నాగారంలో రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

యువత స్వయం ఉపాధి వైపు పయనించాలి

● మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నాగారం, జూన్ 20 : యువత స్వయం ఉపాధితో ఎదుగాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలోని నాగారం బంగ్లా గ్రామ శివారులోని జాతీయ రహదారి 365బి పై నాగారం బంగ్లాకు చెందిన గంట యాదగిరి ఏర్పాటు చేసిన పద్మావతి రెస్టారెంట్ అండ్ దాబాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆధునిక పోటీ ప్రపంచంలో యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణీవెంకన్న, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, ఈదుల కిరణ్, కత్తుల వెంకన్న, చిప్పలపల్లి సోమయ్య, కన్నబోయిన మల్లేశ్, మంచినీళ్ల మహేందర్, అంజి, కుమార్, గంగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో నాణ్యమైన విద్య అందించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

అంగన్‌వాడీ టీచర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

సూర్యాపేట, జూన్ 20 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివిన పిల్లలు వివిధ స్థాయిలో ఉండేలా మనం పునాదులు వేయాలని అందుకు చిన్నారులకు నాణ్యమైన విద్య అందిచేందుకు ప్రయత్నించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని 70 మంది అంగన్‌వాడీ టీచర్లకు నూతన పూర్వ ప్రాథమిక విద్యపై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు చదువు పట్ల మక్కువ పెరిగేలా చూడాలన్నారు. వారి ఉన్నత స్థాయి ఎదుగుదలకు నూతన ప్రాథమిక విద్య ఎంతో ఉపయోగపడాలన్నారు. మానసిక, శారీరక బాష, సాంఘీక భావోద్వేగాలను అభివృద్ధి పరిచేలా పాఠ్య ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. ప్రీ స్కూల్ తరగతులు నిర్వహించాలన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన టీచర్లు ఇతర అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించి ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, సీడీపీఓలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనతో కేసుల్లో గెలుపు

● ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

సూర్యాపేట సిటీ, జూన్ 20 : చట్టాలపై పూర్తి అవగాహన, నైపుణ్యం ఉంటేనే వాటి అమలు సాధ్యమని, అలాగే కోర్టుల్లో కూడా కేసులను గెలువచ్చని ఏఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం భారతీయ న్యాయ సంహిత నూతన చట్టాలు 2023పై సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిబ్బంది శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజా పాలన పేరిట ప్రభుత్వ ఆర్భాటం

● బీఆర్‌ఎస్ నాయకుడు నవీన్‌కుమార్

గరిడేపల్లి, జూన్ 20 : ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్నది ఆర్భాటమేనని, దాంతో ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులు, ఎడిట్ ఆప్షన్ ఇచ్చామని చెప్పుకుంటున్నవన్నీ కేవలం పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమైనట్లు తెలిపారు. వెంటనే ప్రజా పాలన దరఖాస్తుదారులకు ఎడిట్ ఆప్షన్ ఇచ్చి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు.

గరిడేపల్లిలో దరఖాస్తులు అందజేస్తున్న నవీన్‌కుమార్

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిస్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి ఆలకుంట్ల సత్తయ్య, తండ్రి: మల్లయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా-రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ నాగారం గ్రామపంచాయితీ బోర్డు ఫణిగిరి పరిధిలోని ఫణిగిరి రెవిన్యూ గ్రామ శివారులో గల సర్వే నెం. 583/ఈ1 మింజుంలె విస్తీర్ణం: 605 చ.గ.లు సరియగు 506.59 చ.మీ.లు గల ఖాళీస్థలము ఇంటీరియర్ రెసిడెన్షియల్ ఏరియాలో యుండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరం: ఆలకుంట్ల కవిత గారి స్థలము, దక్షిణం: ఆలకుంట్ల మహేష్ గారి స్థలము, తూర్పు: 13 అడుగుల రోడ్డు, పడమర: ఆలకుంట్ల శంకర్ గారి స్థలము.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

పంటల వివరాలు నమోదు చేయాలి

● ఏఓ మురళిబాబు

నూతనకల్, జూన్ 20 : వానకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మండలంలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను విధిగా సేకరించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మురళిబాబు ఏఈఓలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఏఈఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు సాగు చేసే పంటల వివరాలు క్షేత్ర సందర్శన చేయాలన్నారు. రైతులకు ఏదైన సందేహలు ఉంటే నివృత్తి చేయాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు స్టాక్ వివరాలు ప్రదర్శించేలా చూడాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, **Dongari Padma** W/o Durgaprasad 6-7-63. Shivaji Nagar, Town, Mandal and District: Nalgonda Telangana State Pin: 508001 have change my name To **Mamidi Padma** (New Name) W/o Durgaprasad

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

మోతె : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆశా ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక

మోతె, జూన్ 20 : కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముప్పాని ఆశా అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామాల్లో సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండల రహదారుల అభివృద్ధికి రూ.5 కోట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. విద్యుత్ సమస్యలపై ఏఈ స్పందించక పోవడాన్ని పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పనితీరు మార్చుకోవాలని ఏఈని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ సమస్యలపై ఎమ్మెల్యేకు పలువురు వినతిపత్రాలు అందజేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవరాజ్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలు, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక, జడ్పీటీసీ పుల్లారావు, తాసీల్దార్ సంఘమిత్ర, ఎంపీడీఓ హరిసింగ్ నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, ఎం.గురువారెడ్డి, నూకల మధుసుదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

కోదాడ టౌన్ : మైనార్టీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మంజూరు చేసిన రూ.25 లక్షలతో నిర్మిస్తున్న కబరస్తాన్ ప్రహరి నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. మైనార్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కోదాడ నియోజకవర్గంలో మసీదులు, ఈద్గాలు, షాదీఖానాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టీపీసీసీ డెలిగేట్ సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు వంగవీటి రామారావు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ వైస్ చైర్మన్ ఎంఏ జబ్బార్, ఖదీర్, నెమ్మాది వీరబాబు, మామిడి పద్మావతి, సంపెట రవి, మామిడి రామారావు, నెమ్మాది దేవమణి పాల్గొన్నారు.

ఎంపీ రఘువీర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి వినతిపత్రం అందజేసిన ఆర్‌ఎంపీలు, పీఎంపీలు

గ్రామీణ వైద్యులపై ఎన్‌ఎంసీ దాడులను అడ్డుకోవాలి

● ఎంపీ రఘువీర్‌రెడ్డికి ఆర్‌ఎంపీలు, పీఎంపీల వినతి

బొడ్రాయిబజార్, జూన్ 20 : ఇటీవల కాలంలో గ్రామీణ వైద్యులపై జాతీయ మెడికల్ కౌన్సిల్ నిర్వహిస్తున్న దాడులను నివారించాలని సూర్యాపేట జిల్లా ఆర్‌ఎంపీ అండ్ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనర్సయ్య, జనరల్ సెక్రటరీ పొలిశెట్టి రాజేందర్ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక వైట్‌హౌజ్‌లో ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డికి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులకు 1273 జీఓ ద్వారా శిక్షణ ఇచ్చినప్పటికీ సర్టిఫికెట్లు అందజేయకపోవడంతో ఎలాంటి ఆధారం లేకుండా పోయిందన్నారు. శిక్షణ పూర్తి చేసిన గ్రామీణ వైద్యులకు సర్టిఫికెట్స్ అందించి వారి వైద్య సేవలు యదాతథంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ స్పందిస్తూ సమస్యను సంబంధిత మంత్రి, సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు రహమతుల్లా, ఎల్లె వెంకటేశ్వర్లు, బెల్లంకొండ డాంగే, చిలువేరు చంద్రయ్య, జెరిపోతుల లక్ష్మణ్‌గౌడ్, రాజబాబురెడ్డి, ఎస్.కె.నాగుల్‌మీరా, ఎం.వెంకన్న, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

● జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి జయ ● విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రల పంపిణీ

నేరేడుచర్ల : నేరేడుచర్ల జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేస్తున్న జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జయ

నేరేడుచర్ల, జూన్ 20 : నులి పురుగుల వల్ల పిల్లల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వాటిని నివారించినప్పుడే చిన్నారులు ఆరోగ్యంగా జీవిస్తారని జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జయ అన్నారు. నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం స్థానిక జడ్పీహెచ్‌ఎస్‌లోని విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్‌తో కలిసి ఆల్బండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నులి పురుగుల వల్ల పిల్లలు ముఖ్యంగా రక్తహీనత, పోషకాహార లోపం బారిన పడుతారన్నారు. బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, అతిసారం, మలంలో రక్తం, వ్యాధి నిరోధక శక్తి తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. 400 మిల్లీ గ్రాముల ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి విద్యార్థి భోజనం చేసిన తర్వాత బాగా నమిలి మింగాలని, దానివల్ల కడుపులోని అన్ని రకాల పరాన్న జీవులు (నులి పురుగులు) చనిపోతాయని చెప్పారు. 5 నుంచి 18 ఏండ్ల వయస్సు వారంతా ప్రతి ఆరు నెలలకో సారి ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవడం ఎంతో ఉత్తమం అని సూచించారు. ఖాళీ కడుపుతో ఈ మాత్రలు వేసుకోకూడదన్నారు. భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి నాగిణి, మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ నాగయ్య, సీహెచ్‌ఓ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, నర్సయ్య, సునీత, పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వెంకటరమణ నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, డాక్టర్ వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్ పాల్గొన్నారు.

నాగారం : నాగారం మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వెంకటరమణ ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వర్దెల్లి మల్లయ్య, మెడికల్ ఆఫీసర్ బొమ్మగాని హర్షవర్ధన్, ఏఎన్‌ఎం నాగమ్మ, ఉపాధ్యాయులు వెంకటమల్లు, వీరేశ్, ఆశ కార్యకర్తలు రేణుక, రోజా పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : పట్టణంలోని ఆయా వార్డుల్లో వార్డు కౌన్సిలర్లతో పాటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆకుల కవిత, నిమ్మల స్రవంతీశ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఆకుల లవకుశ, ఏఎన్‌ఎం శిరోమణి, ఆశ వర్కర్లు నాగరాణి, లింగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు ఉమా, ఉర్మిల, జ్యోతి, ఆర్పీలు రెహానా, సోమమ్మ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు ఎంపీడీఓ సంతోశ్‌కుమార్ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి భవానీ, హెచ్‌ఎంలు కళావతి, శిరోమణి, పంచాయతీ కార్యదర్శి రజినీ పాల్గొన్నారు.

నూతనకల్ : విద్యార్థులందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహచ్‌ఎస్, అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల వైద్యాధిరి ఆశ్రితరెడ్డి, పీహెచ్‌ఎన్ తారమ్మ, వైద్య సిబ్బంది దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాణిక్యమ్మ, దనమ్మ, ప్రవీణ్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, సీతారామ్‌రెడ్డి పాల్గొన్నారు.

నడిగూడెం : స్థానిక పాఠశాలలో విద్యార్థులకు తాసీల్దార్ హేమమాలిని ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.

కార్యక్రమంలో ఎంపీడీఓ ఇమామ్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ హరినాథ్, వైద్య సిబ్బంది కళావతి, కృష్ణమూర్తి, రాధా, మహేశ్వరి, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, రేణుక, పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానకిరాములు, రామకృష్ణ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు మండల వైద్యాధికారి పుష్పలత ఆల్బెండజోల్ మాత్రలను వైద్య సిబ్బంది ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేస్తున్న ఎంపీపీ కళావతీసంజీవరెడ్డి, జడ్పీటీసీ దామోదర్‌రెడ్డి

తిరుమలగిరి : జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వెంకటరమణ

గంజాయి స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట సిటీ, జూన్ 20 : వాహనాల తనిఖీలో పోలీసులు 8 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు యువకులను అరెస్ట్ చేశారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యాపేట డీఎస్పీ రవి వివరాలు వెల్లడించారు. సూర్యాపేటకు చెందిన కొడిదల పవన్ కుమార్, మన్నె రాహుల్, మరో మైనర్ బాలుడు ముగ్గురు కలిసి ఖమ్మం రోడ్‌లోని అమ్మ గార్డెన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోయేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని పట్టుకుని తనికీ చేయగా నాలుగు ప్యాకెట్లలో గంజాయి ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు చేధించిన పట్టణ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు మహేంద్రనాథ్, బి.కుశలవ, క్రైమ్ హెడ్ కానిస్టేబుల్స్ కృష్ణ, కరుణాకర్, సైదులు, కానిస్టేబుళ్లు ఆనంద్, మధును ఏఎస్పీ నాగేశ్వర్‌రావు అభినందించారు.

హత్య కేసులో నిందితులకు రిమాండ్

పాలకవీడు, జూన్ 20 : మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో జరిగిన చిరంజీవి హత్య కేసులో నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చరమందరాజు, ఎస్ఐ లక్ష్మీనారాయణ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూసీఒడ్డుసింగారం గ్రామానికి చెందిన చిరంజీవి, గుడుగంట్లపాలెం గ్రామానికి చెందిన అరుణ 15 ఏండ్ల క్రితం ప్రేమించి పెండ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. దంపతులు ఇరువురు ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ కుటుంబ జీవనం కొనసాగిస్తున్నారు. కాగా కొవిడ్ లాక్‌డౌన్ నుంచి చిరంజీవి ఉద్యోగం మానేసి వ్యసనాలకు బానిసై భార్యను తరుచూ వేధిస్తున్నాడు. దాంతో అరుణ తన పుట్టిల్లు గుడుగుంట్లపాలేనికి వచ్చింది. ఈ నెల 17న అర్ధరాత్రి సమయంలో చిరంజీవి గుడుగుంట్లపాలేనికి వెళ్లి అరుణపై కత్తితో దాడి చేయడానికి యత్నించగా అరుణతో పాటు ఆమె బంధువులు చిరంజీవిని బంధించి విచక్షణ రహితంగా కొట్టడంతో తీవ్రగాయాలై చనిపోయాడు అని తెలిపారు. చిరంజీవి సోదరుడు వెల్లడించినట్లుగా తెలిపారు. ఫిర్యాదు మేరకు నిందితులు అరుణ, ఆమె బంధువులు రాయిజయరామ్, రాయి ప్రతాప్, చినగోపి, రవి, శాంతమ్మ, లక్ష్మమ్మ, ప్రమీల, సుజాత, నూకబత్తిన బుచ్చమ్మ, రాయిభవాని, కలకూరి వెంకన్నపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు చొరవ చూపాలి

● సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, జూన్ 20 : రోజు రోజుకు పెరిగిపోతున్న ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. గురువారం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించి కూరగాయల రేట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న కూరగాయల ధరలతో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడుతుందని, వారం క్రితం రూ.30 ఉన్న టమాట ప్రస్తుతం రూ.100కి చేరిందన్నారు. అన్ని కూరగాయల పరిస్థితి ఇదే విధంగా ఉన్నదన్నారు. బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న కూరగాయలను అరికట్టి ధరలను నియంత్రించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, నాయకుడు కొమ్మరాజు వెంకట్, సీపీఐ నాయకులు బెల్లంకొండ గోవింద్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు, గుండు నాగేశ్వర్‌రావు, రామస్వామి, మట్టయ్య, సైదానాయక్ పాల్గొన్నారు.

మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలి

● ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు రాజన్నమాదిగ

సమావేశంలో మాట్లాడుతున్న రాజన్నమాదిగ

కోదాడ రూరల్, జూన్ 20 : ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని జూలై 7న వరంగల్ నగరంలో నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ పిలుపునిచ్చారు. గురువారం పట్టణ ఎంఎస్ కళాశాలలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లు షెడ్యూల్ కులాల్లోని అన్ని ఉప కులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం పంపిణీ జరుగాలని అందుకు కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలన్నారు. ఏపూరి రాజుమాదిగ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేశ్, సిద్దేల శ్రీను, కొత్తపల్లి ఆంజనేయులు, ఏపూరి సత్యరాజు, మిట్టగనుపుల మోషయ్య, కుక్కల కృష్ణ, నవీన్‌కుమార్, యేసోబు, కనకయ్య పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ

విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎంపీపీ గోపాల్

పాలకవీడు, జూన్ 20 : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం మండలంలోని నాగిరెడ్డిగూడెం గ్రామంలో కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు రూ.75 వేల విలువ గల దుప్పట్లను పంపిణీ చేసినట్లు ఎంపీపీ గోపాల్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుబ్బారావు తెలిపారు. పాఠశాలలో 220 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కేజీబీవీ బాధ్యురాలు సుజాత, కాంగ్రెస్ నాయకులు మోతీలాల్ నరసింహారావు, నీమానాయక్, వెంకట్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో ఆదాయం పెంపు

● పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ అశోక్

నాగారం, జూన్ 20 : నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేసి ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ తుంగతుర్తి డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ పి.అశోక్ అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో చీమల వెంకన్నయాదవ్ వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా ఆయిల్‌పామ్ మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకుని ఆయిల్‌పామ్ తోటలను సాగు చేయాలన్నారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ, కోతుల బెడద లేదన్నారు. ఆయిల్‌పామ్ పంటను ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ క్షేత్ర సహాయకుడు రంగు ముత్యంరాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

పెంచికల్‌దిన్నె ఊర చెరువు సర్వే

నేరేడుచర్ల, జూన్ 20 : మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలోని ఊర చెరువు ఆక్రమణకు గురవుతున్నదని పలువురు ఇటీవల జిల్లా కలెక్టర్, తాసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం తాసీల్దార్ సైదులు ఆదేశాల మేరకు మండల సర్వేయర్ గాయత్రి, ఇరిగేషన్ ఏఈ రాజేశ్వరి పర్యవేక్షణలో రెవెన్యూ మ్యాప్ ద్వారా చెరువు సర్వే చేపట్టి హద్దులను గుర్తించారు. కార్యక్రమంలో ఇంజమూరి వెంకటయ్య, వెంకటకృష్ణ, మట్టయ్య, పసుపులేటి నరసింహారావు, బాలకృష్ణ, భార్గవ్, సైదులు, రాంబాబు, నాగయ్య, శ్రీను, అరుణ్, రవి, హుస్సేన్, వెంకటరమణ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయ భూముల కౌలుకు వేలం

గరిడేపల్లి, జూన్ 20 : మండలంలోని పోనుగోడు గ్రామంలో గల రుక్మిణీ, సత్యబామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయ భూములు 3 ఎకరాల 33 గుంటలకు రెండేండ్ల కౌలుకు దేవాదాయ శాఖ అధికారులు గురువారం ఆలయ ఆవరణలో వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన మంగా ప్రభాకర్ ఏడాదికి రూ.1,75,900 చొప్పున పాట పాడి భూములను కౌలుకు దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ పరిశీలకుడు ఈ.రమేశ్, ఆలయ మేనేజర్ కొంకపాక మృత్యుంజయశాస్త్రి, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అన్నదానం

గరిడేపల్లి, జూన్ 20 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పీఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ గెలుపొంది ఉప ముఖ్య మంత్రి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని జనసేన నాయకులు గురువారం స్థానిక సాయిబాబా దేవాలయంలో అన్నదానం చేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సరికొప్పుల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సేవలతో ఏపీ అభివృద్ధి పథంలో పయనించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు రవిబాబు, నాయకులు కొమ్మరాజు శ్రీను, అనిల్‌నాయుడు, చందు, సాయిచరణ్, సాయి, వాసు, ప్రసాద్, భాను, నర్సింహచారి, సురేశ్, సతీశ్, కరుణాకర్ పాల్గొన్నారు.